Govt. Degree College For Women Gadwal.

DEPT: OF ECONOMICS

Student Study projects

# Priyadarshini Govt degree college for Women

# Project Work

## Rythu Bima

Names

Dept Economics

P. Suresh Babu

B. JyoSHNA
M. Mounika
G. Srilatha
M. Jyothi

S.J. [signature] 28/12/22
PRINCIPAL
Priyadarshini
Govt. Degree College For Women
GADWAL - 509 125.

# విషయ సూచిక


| S.NO | విషయం | పేజి నెంబర్ |
|---|---|---|
| 1. | రైతు భీమా పథకం - పరిచయం | 1 - 2 |
| 2. | ప్రాంతం, దేశం, ప్రధానవ్యక్తులు, స్థాపన, నిర్వాహకులు. | 3 - 4 |
| 3. | ప్రారంభం | 5 - 6 |
| 4. | పథకం వివరాలు | 7 |
| 5. | బడ్జెట్ వివరాలు | 8 |
| 6. | నిధుల వివరాలు | 8 - 9 |
| 7. | ఇన్సూరెన్స్ - అర్హతలు | 10 - 11 |
| 8. | ప్రశ్నవళి | 12 - 13 |
| 9. | ముగింపు | 14 |



తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి


**శ్రీ కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు గారు**

# తెలంగాణ రైతుబీమా పథకం

**పరిచయం:** తెలంగాణ రైతు బీమా పథకం, తెలంగాణ రాష్ట్ర రైతులకోసం తెలంగాణ ప్రభుత్వం ప్రవేశ పెట్టిన పథకం. ఏ కారణంలోనైనా రైతు చనిపోతే, నామినీకి ఎల్ఐసి నుంచి 10 రోజుల్లోగా 5 లక్షల బీమా పరిహారం అందించడానికి ఈ పథకం రూపొందించబడింది.




తెలంగాణ ప్రభుత్వం ఒక్కో రైతు కోసం 2,271 రూపాయలను ప్రీమియంగా చెల్లించి, 5 లక్షల రుపాయలను బీమాగా అందిస్తోంది. రైతులకు 5 లక్షల బీమా కవరేజ్ అందించిన దేశంలోని తొలిరాష్ట్రం తెలంగాణ. కొంత కాలం తరువాత రైతుబీమా పథకం ప్రీమియం 56.54 శాతానికి పెరుగగా. ప్రభుత్వం ఒక్కో రైతుకు రూ. 3.556 చొప్పున మొత్తం




32.16 లక్షల మంది రైతులకు రూ.1143.60 కోట్లను ప్రీమియంగా ఎల్.ఐ.సి కి చెల్లించింది.

రైతుబీమా

RYTHU BIMA

FARMER'S INSURANCE

| | |
|---|---|
| ప్రాంతం | తెలంగాణా, భారతదేశం. |
| దేశం | భారతదేశం |
| ప్రధాన వ్యక్తులు | తెలంగాణా ప్రజలు |
| స్థాపన | ఆగస్టు 15, 2018 |
| వెబ్ సైటు | రైతు బీమా పథక వెబ్సైటు |
| నిర్వాహకులు | ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు. తెలంగాణా ప్రభుత్వం |

తొలి రెండేళ్ళ కాలంలో రైతుబీమా పథకంలో భాగంగా ప్రీమియం కింద రూ.1775.95 కోట్ల పేమెంట్స్ జరుగగా 32267 మంది రైతు కుటుంబాలకు రైతుబీమా పథకం వర్తించగా, ఎల్ఐసి ద్వారా ఒక్కో రైతు కుటుంబానికి 5 లక్షల చొప్పున రూ.1613.35 కోట్లు చెల్లించబడ్డాయి.

తొలి మూడేళ్ళ కాలంలో (2018-19, 2019-20, 2020-21) మూడేండ్లలో రాష్ట్రంలోని 32.33 లక్షల మంది అర్హులైన రైతుల కోసం ప్రభుత్వం రైతు బీమా పథకం అమలు కోసం రూ. 2917.39 కోట్లను ప్రీమియంగా ఎల్.ఐ.సి సంస్థకు చెల్లించింది. 2021 మే నాటికి 49,755 మంది రైతులు చనిపోగా వారి కుటుంబాలకు 8.75 కోట్ల భీమా మొత్తం అందింది.

## రైతు భీమా ప్రారంభం :

2018, ఫిబ్రవరి 26న కరీంనగర్ పట్టణంలో జరిగిన రైతు సమన్వయ సమితుల ప్రాంతీయ అవగాహన సదస్సులో ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుభీమా పథకం పై నిర్ణయం తీసుకున్నారు. 2018, ఆగస్టు 6న వరంగల్ జిల్లా, దుగ్గొండి మండలం, తిమ్మాం పేట గ్రామంలో తెలంగాణా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ఈ "రైతుభీమా" పథకంలో భాగంగా రైతులకు భీమా బాండ్లను అందజేసాడు. 2018 ఆగస్టు 14న ముఖ్యమంత్రి కేసీఆర్ చేతుల మీదుగా రైతు భీమా పథకం అధికారికంగా ప్రారంభమయింది.



# పథకం వివరాలు :



- 18 ఏళ్ళ నుంచి 59 ఏళ్ళలోపు వయస్సు ఉన్న రైతులందరు ఈ పథకానికి అర్హులు.
- ఆధార్ కార్డు పై నమోదైన పుట్టిన తేదిని ప్రామాణికంగా తీసుకుంటారు. ప్రతి ఏడాది కూడా ఆగస్టు 15 నే ప్రామాణికంగా తీసుకుని ఏళ్లను నమోదు చేసుకుంటారు.
- పట్టాదారు పాస్ పుస్తకాలున్న ప్రతి రైతుకు రైతు బీమా పథకం వర్తిస్తుంది.
- ఎకరం భూమి ఉన్న రైతు నుంచి వంద ఎకరాలున్న రైతుకు కూడా ఒకే రకమైన భీమా వర్తిస్తుంది.
- గ్రామ, మండల, జిల్లా, రాష్ట్ర రైతు సమన్వయ సమితులు రైతులతో బీమా చేయిస్తాయి.

## బడ్జెట్ వివరాలు :



- ఈ పథకం అమలుకు 2018 తెలంగాణా రాష్ట్ర బడ్జెట్లో 500 కోట్ల రూపాయలు కేటాయించారు.

## నిధుల వివరాలు :

- 2018–19లో 3127 లక్షల మంది రైతుల భీమా చేయించుకోగా 10.30 కోట్లను తెలంగాణా ప్రభుత్వం ఎల్.ఐ.సి సంస్థకు చెల్లించింది. ఎల్.ఐ.సి అధికారులు రైతుబంధు జీవితబీమా పాలసీ బాండ్‌ను 2018 ఆగస్టు 15న ప్రభుత్వానికి అందజేసారు. 17.521 మంది రైతులు మరణించగా వారి కుటుంబాలకు రూ. 5 లక్షల చొప్పున రూ. 876.05 కోట్ల భీమా మొత్తం అందించబడింది.





- 2020-21 ఆర్థిక సంవత్సరం (2020 ఆగస్టు 14 నుంచి 2021 ఆగస్టు 13 వరకు) రైతు భీమా పథక అమలు కోసం రూ.1173.54 కోట్ల (18 పర్సెంట్ జీఎస్టీతో కలిపి రూ.1141 కోట్ల ప్రీమియం, రూ.32.54 కోట్ల స్టాంప్ డ్యూటీ ఫండ్స్) ప్రీమియం నిధులు విడుదలయ్యాయి. భారతీయ భీమా సంస్థ - ఎల్.ఐ.సికి ఈ నిధులు చెల్లించబడ్డాయి.

- నాలుగో ఏడాది 2021-22లో ప్రభుత్వం రూ.1200 కోట్ల భీమా ప్రీమియం చెల్లించింది.

• రైతులకు ఇన్సూరెన్స్.. పథకానికి ఉండాల్సిన అర్హతలు:

రైతుల కోసం కేంద్ర ప్రభుత్వం ఎన్నో రకాల స్కీమ్‌లను అందుబాటులోకి ఉండేందుకు వివిధ రకాల స్కీమ్‌లను ప్రవేశ పెట్టాడు. అలాగే తెలంగాణ ప్రభుత్వం రైతుల కోసం అమలు చేస్తున్న స్కీమ్‌లలో రైతుబీమా కూడా ఒకటి. ఈ రైతు బీమా వల్ల రైతులు ఎవరైనా ప్రమాదవశాత్తు మరణిస్తే వారి కుటుంబానికి రూ. 5 లక్షల ఆర్థిక సాయం ప్రభుత్వ నుంచి అందుతుంది. రాష్ట్రంలో రైతు బంధు పథకం కింద అర్హులైన రైతులందరూ కూడా ఈ పథకం పొందవచ్చు.




ఈ రైతు బీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలి. అంటే రైతు వయస్సు 18 నుంచి 59 ఏళ్ల మధ్యలో ఉండాలి. వయసు ధృవీకరణ పత్రం, ఆధార్ ను అందించాలి. అలాగే గ్రామంలో ఉన్న భూములకు మాత్రమే ఈ బీమా వర్తిస్తుంది.

ప్రశ్నావళి :-

1) మీ పేరు ఏమిటి?

సోమయ్య

2) మీది ఏ ఊరు?

సయాయి గూడెం

3) మీ కుటుంబంలో గాని, మీ గ్రామంలో గాని ఎవరైనా రైతు భీమా తీసుకున్నారా?

మా గ్రామంలో 2 వ్యక్తులు తీసుకున్నారు.

4) ఇన్సురేన్స్ ఎంత వయస్సు ఉన్నవారికి ఇస్తారు.

18 నుంచి 60 ఏళ్ల లోపు ఇస్తారు.

5) ఇన్సురేన్స్ చేసిన తరువాత ఎన్ని రోజులకు డబ్బు ఇస్తారు

10 రోజులలో ఇస్తారు.

6) ఎంత డబ్బు ఇస్తారు?

5 లక్షల రూపాయలు ఇస్తారు.

7) ఆ డబ్బు వారికి ఏ విధంగా ఉపయోగపడుతుంది?

మా కుటుంబ అత్యవసర పరిస్థితులకు ఉపయోగపడింది.

8) రైతు భీమా గురించి మీరు ఏ విధంగా తెలిసింది.

Agriculture officers ద్వారా తెలిసింది.

9) మీ ఇంట్లో ఒకరికి మాత్రమే వస్తుందా? ఇంకా ఎవరైనా చనిపోయినట్లే కూడా వస్తుందా?

వచ్చింది. ఇంట్లో ఎవరి పేరు మీద భూమి ఉంటే

ఎంత మంది చనిపోయిన వారికి వస్తుంది.

10) యీ గ్రామంలో రైతు బీమా పతకం పొందిన వ్యక్తి ఎవరు?

మల్లయ్య

11) మైనారిటీ కులాలు కాకుండా రెడ్డిస్ కి కూడా ఈ పతకం పొందుతారా?

ఏ కులల వారికి అయిన రైతు భీమా వస్తుంది.

12) రైతు భీమా ద్వారా ఎలాంటి లాభాలు పొందుతున్నారు.

కూతుళ్ళ పెళ్ళిళ్ళ మరియు ఇంటి నిర్మాణం కొరకు వారి అవసరాల కొరకు వినియోగించుకుంటున్నారు. రైతు బీమా వల్ల లాభం పొందుతున్నారు.

13) ఈ పతకాన్ని ఎవరు ప్రారంభించారు.

K. కల్వకుంట్ల చంద్ర శేఖర్ రావు.

14) ఈ రైతు భీమా పతకం ఎప్పుడు ప్రారంభించారు?

14 - 08 - 2018

15) మీకు ఈ రైతు భీమా పతకం వల్ల లాభమా? నష్టమా?

లాభం. ఈ పథకం పెట్టడం వలన మా కనీస అవసరాలను తీర్చుకొగలుగుతున్నాము. కాబట్టి మేము లాభాన్ని పొందుతున్నాము.

## ముగింపు :

తెలంగాణ ప్రభుత్వం 14.08.2018 నుండి రాష్ట్రంలోని రైతు సంఘం సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకమైన "రైతు భీమా" సమూహ పథకాన్ని ప్రవేశపెట్టింది. ఏదైనా కారణం వల్ల రైతు / ఆమె మరణిస్తే కుటుంబ సభ్యులు ఆమె పై ఆధారపడిన వారికి తక్షణం మరియు తగిన ఆర్థిక సహాయం అందించడం ఈ పథకం యొక్క ప్రధాన లక్ష్యం. మెజారిటీ రైతులు చిన్న మరియు సన్నకారు రైతులు మరియు వ్యవసాయం వారికి ఏకైక జీవనాధారం. రొట్టె విజేత మరణించిన సందర్భంలో, ఆధారపడిన కుటుంబ సభ్యులు తీవ్రమైన ఆర్థిక సమస్యలలో పడుతారు. తక్షణ సాయం అందించడం ద్వారా వారికి ఇన్సులేట్ చేయాలని ఉద్దేశ్యంతో ప్రభుత్వం ఈ పథకాన్ని రూపొందించింది.